✱ చలిగాలికి చేతులు గడ్డ కట్టేస్తూంటే, త్వరత్వరగా పనులు ముగించుకుని, లాన్‌లో కుర్చీ వేసుకొన్నాను.

పుస్తకాలబ్బాయి పిక్నిక్‌లు తెచ్చిచ్చాడు.

శీతాకాలం కావడంవల్ల ఎండలో వెచ్చదనంకంటే చల్లదనమే ఎక్కువగా ఉంది. కాశ్మీర్ షాల్ మరింత దగ్గరకు లాక్కుని, ఒకోపేజీ తిరగేస్తున్నాను.

ఇంతలో ఎక్కడ్నించి వచ్చాడో? లోవర్ కె. జి. చదువుతోన్న మా అబ్బాయి అమ్మా! అమ్మా! అంటూ పరుగెత్తుకొచ్చాడు.

'ఏమిట్రా' అన్నాను పుస్తకంలోంచి కళ్ళు తిప్పకుండానే.

'నీతో చెప్పడం మర్చిపోయా. మా స్కూలు గోడమీదేం దో యా తీన్ బజ్ అని వ్రాశారు. మేము నలుగురం పిల్లలం గదూ? ఇద్దరం మాయం అయిపోమా?' అనడిగాడు పుస్తకంలోంచి నా ముఖాన్ని పైకెత్తుతూ.

అనుకోని ప్రశ్నకు ఒక్కక్షణం తెల్లబోయాను.

'నీకెలా తెలుసు? నువ్వు చదవగల్గావా?' అనడిగాను తేరుకుని.

'వో. రెడ్ ట్రయాంగిల్!!!—వేనన్న మాటేం? మా స్కూలు పిల్లలందరం గిట్టిగా అరుచుకుంటూ చదివేశాం. స్కూలు బస్‌మీద వెళ్తూంటే కనిపిస్తుంది' అన్నాడు పెద్ద గొప్పగా కళ్ళు తిప్పుతూ.

'నిజమేనమ్మా. 'కన్ సంతాన్; సుఖీ యింసాన్' అనికూడ వ్రాశారు. అంటే—యిద్దరే పిల్లలైతే యింకా హాయిగా ఉండొచ్చునట. మాలో యిద్దర్ని హూష్. మాయ మంత్రం చేసేయకూడదూ?' అన్నాడు యింకొంచెం పైక్లాసు చదువుతోన్న మా పెద్దబ్బాయి.

అప్రయత్నంగా నా ఆలోచనలు కొన్ని సంవత్సరాల ముందుకు పరుగులెత్తాయి.

వేసవి శలవుల్లో బొంబాయినుంచి అన్నయ్యా, వదినా వచ్చారు.

వాళ్ళకు యిద్దరబ్బాయిలు. ఇద్దరూ తెల్లగా, ఆరోగ్యంగా ఉంటారు, ముద్దొస్తూ. కాన్వెంట్లో చదువుతూండడంవల్ల ఇంగ్లీషు బాగా మాట్లాడ్తారు.

శలవులు కావడంవల్ల, ఆ వేళ నా ఫ్రెండ్సు కొందరు మా యింటికి వచ్చారు.

అందరూ పిల్లల చుట్టూ చేరారు, కబుర్లు చెప్పిస్తూ, ఇంగ్లీషు పద్యాలు చెప్పిస్తాను.

'ఆంటీ! మా కాన్వెంట్లో స్కూలు డేకి మేమిద్దరం మోనో ఏక్టు ప్లే ఏక్టుచేశాం, అందరూ తెగ మెచ్చుకున్నారు' అన్నాడు—అన్నయ్యగారి పెద్దాడు.

'మరి మాకూ చూపించండి' అన్నారు అందరూ.

'వో. కె.' అంటూ యిద్దరూ నిమిషాల

మీద క్రింటకు దిగి వెళ్ళి, వదినను పిలిచి పిండెట్టి, వది నిమిషాల్లో తయారయి వచ్చారు.

పెద్దాడు మిలిటరీ డ్రెస్ వేసుకున్నాడు. చిన్నోడు గౌను, వెత్తిమీద టోపీతో— అసలేం తెలుపేమో — నిజంగా దొరసానిలానే ఉన్నాడు,

వదినకు ఆడపిల్లల్లేనందువల్ల, వాడిని స్కూలుకి పంపేదాకా గౌనులేసి, ఆడపిల్ల ముస్తాబు చేస్తూండేది.

సోల్జియర్ తుపాకీతో హుందాగా అటూ యిటూ నడుస్తూంటాడు తీవిగా. అక్కడికో అందమైన అమ్మాయి వస్తుంది.

'సోల్జియర్! సోల్జియర్! విల్ యు మేరీ మీ, విత్ పైప్స్ అండ్ డ్రమ్స్ ?' అనడుగుతుంది అతన్ని. (బ్యాండు మేళాలతో నన్ను పెళ్లి చేసుకుంటావా ?' అనడుగుతుంది.)

'వో మై ప్రెట్టీ మెయిడ్! ఐ కాంట్ మేరీ యూ బికాజ ఐ హేవ్ నో షూస్' అంటాడు ఆ అబ్బాయి. (నేను, నిన్ను పెళ్లి చేసుకోలేను, ఎందుకంటే నాకు బోళ్లు లేవు అంటాడు.)

అప్పుడా అమ్మాయి మార్కెట్టు కెళ్లి, అతనికి మంచి బూట్లు తెచ్చిస్తుంది.

అప్పుడు మళ్లీ అడుగుతుంది — 'సోల్జియర్ ! సోల్జియర్ ! ఇప్పుడు నన్ను పెళ్ళి చేసుకుంటావా?' అని.

'నాకు టైలేదు. అందుకు నిన్ను నేను చేసుకోలే నమ్మాయ్!' అంటాడా అబ్బాయి.

పాపం! ఆ అమ్మాయి మళ్లీ బజారుకి పరుగెత్తి కెళ్లి టైకొని తెస్తుంది.

'ఇప్పుడు చేసుకుంటావా? పెళ్లి' అనడుగుతుంది.

'ఐహేవ్ నో కోట్, అం దు కు నిన్ను చేసుకోలేను' అంటాడా అబ్బాయి.

పాపం! ఆ అమ్మాయి మళ్లీ బజారుకి పరుగెత్తి కోటు కొనితెస్తుంది,

'ఇప్పుడు చేసుకుంటావా ? సోల్జియర్! నన్ను పెళ్ళి?' అనడుగుతుంది.

'వో మై ప్రెట్టీ మెయిడ్! ఐ కాంట్ మేరీ యూ బికాజ ఐ హేవ్ ఏ వైఫ్ ఏట్ హోమ్, (నాకు యింటిదగ్గరొక పెళ్లాం ఉంది. అందుకు నిన్ను పెళ్లిచేసుకోలేను) అంటాడా అబ్బాయి.

దో యా తీన్

అప్పుడు పాపం ఆ అమ్మాయి హీ హీ అంటూ ఏడుస్తూ కళ్లు తుడుచుకుంటూ వెళ్లిపోతుంది.

అందరం నవ్వలేక చచ్చేం.

అందులోనూ వాడికి ధైర్యం ఎక్కువేమో, సోల్జియర్‌లా నడకేకాక మాటలు కూడ ధైర్యంగా అంటూ ఏక్షు చేసాడు.

చిన్నవాడుకూడ వాడికంటే ఏం తీసిపోలేదు.

రెండుచేతులతో గౌను రెండు చివరలా, విశనక్షరలా సాగదీసి పట్టుకుని, చిరుపాదాలతో డ్యాన్సు చే స్తూ న్న ట్టు నడుస్తూ వెళ్ళడం— ఆ ఏక్షను చూస్తే భలే సరదా అనిపించింది.

అన్నిటికంటే, ఆ అమ్మాయితో యివి లేవు, అవిలేవు అని అన్నీ తెప్పించుకుని — చల్లగా చెప్పాడు ఆఖర్ని. 'ఇంటిదగ్గర నాకో పెళ్లాం ఉంది. నిన్ను పెళ్లిచేసుకోలేనని.'

అందరూ ఆగకుండా చాలాసేపు క్లాప్సు చేసేశారు.

సాయి ప్రణతి

శ్రీ షిర్డి సాయి నమస్తుభ్యం
వరదే భక్తజన రక్షకం
ద్వారకామాయి నివాసం
కరుణా మానసం నమామ్యహం.

భజేహం సాయి రూపం
భజేహం సాయినామం
భజేహం నవనీత మానసం
భజేహం భవ భయహరం.

సాయి రూపం శోకనాశనం
సాయినామం పరమ పావనం
సాయి దర్శనం సంకటహరం
సాయి ధ్యానం ఘోర పాపహరం.

భక్తజన మానస విహారం
భక్తి, రక్తి, జీవన్ముక్తిసాయినామం
కాంతి పుంజం సాయిభజనం
కాంతి ధామం సాయి ఆలయం
సాయిరామం రక్షమాం రక్షమాం.
సాయిరామం పాహిమాం. పాహిమాం.

—'కొలనుపాక'

'వెరీ బ్యూటిఫుల్ చాలా చాలా' అంటి నిరళ.

'మీ అన్నయ్యగార్కి పిల్లిద్దరేనా?' అపతి గింది కమల.

'ఐస్. అంతే. అన్నయ్య ఆపరేషను వేయించేసుకున్నారు' అన్నాను.

'మరి ఆడపిల్ల ఒద్దా?' అన్నారెవరో.

'వదినకు వాళ్లమ్మగారి ఆనవాయితీ అట. వరసగా నలుగురు మగపిల్లలు పుడితే గాని, ఆడపిల్ల పుట్టదట. అదీ భయం' అన్నాను నవ్వుతూ.

'ఏలాగా చదువుకున్నవాళ్లు చదువుకున్న వాళ్లే. అందుకూ ప్లానింగు' అంది మరో అమ్మాయి.

'మనవైపుకంటే వార్ధాలో నివశిస్తున్న వాళ్లు ఎక్కువ స్ట్రిక్టుగా ఉంటున్నట్టున్నారీ విషయంలో' అంది సీత.

'అవును. నిజమే. అదే మన వాళ్లయితేనా?—ఏ ఏడుగురమ్మాయిలనో కనేసి, ఇంకా అబ్బాయి కలగలేదనో, లేకపోతే వరసపెట్టి అబ్బాయిలను కనేస్తూ, అచ్చటా ముచ్చటా తీరడాన్కి ఆడపిల్లలేదని ఎదురు చూస్తూనో. అంతగా లేకపోతే ఒక్కడే అయిపోయాడు తోడు లేదనో కనేస్తూండేవారు' అంది మరో అమ్మాయి.

'అవునవును. ఈ నేస్తూండేవారు కదూ' అంది వద్ద నవ్వుతూ.

'రేపు నువ్వూ అలాగే యీనేద్దువుగాని' అన్నారెవరో.

'నేనా??? హు ! ! ! 'గంగిగోవుపాలు గంటెడైన చాలు' అన్నారు. మనం అంతా లెక్కంటే లెక్కే. పదిమందిని కని గాలి కొదిలేసేకంటే, నలుగురితో ఔననిపించుకునే పిల్లలు యిద్దరు చాలు. తెలిసిందా?' అంది కళ్లెగరేస్తూ— పిల్లల్నిద్దర్నీ దగ్గరకు తీసుకుని.

'అదీ ఒక ఘనకార్యమే నేమిటి? ఇద్దరితో ఆపేస్తే అందులో ఏ ఒక్కరైనా చస్తే???' ఫెడీమని అడిగింది మా ప్రక్కింటి వారమ్మాయి.

చెప్పిన చరిచివట్టయి అందరం తెల్లబోయి చూశాం.

—వచ్చి ఎంతసేపయిందో, మాట ఆ ధోరణిలో ఎవరం గమనించేలేదు.

'అవును. మా బంధువుల్లో ఒకరు యిద్దరు పిల్లలు పుట్టగానే ఆపరేషను

చేయించేసుకున్నారు. మళ్ళీచికం వచ్చి ఒకరి తర్వాత ఒకరు యిద్దరూ పోయారు. ఇప్పుడేమో కొత్తవారు కంగారుపడి చేయించేసు కున్నారు' అంది తడుముకోకుండా.

మా ప్రక్కింటాయనకు పిల్లలు చాలా ముందే ఉన్నారు. ఏటా పిల్లలతో, అందులోనూ మధ్య మధ్య కవలలతో తుందురుమంటూ ఉంటుందావిడ. వాళ్లింటి కెళ్లేసరికి, ఉచ్చలకంపు గుప్పున కొడుతుంది. అక్కడ పట్టుమని పదినిమిషాలు నిలబడలేం. పిల్లలెప్పుడు మూ పీ వా, మురికోడుతూ, పదుపు ఒంటబట్టక ముడికబుర్లు చెప్తూంటారు. దేన్నిచూసినా తిండికి ముఖం వాచి పట్టు ఎగబడతారు. బిలబిల్లాడుతూ కనిపించే ఆ పిల్లలను చూసినప్పుడల్లా 'కమ్ సంతాన్ సుఖి యింసాన్' అన్నమాట జ్ఞాపకం వస్తూంటుంది.

నిజమే శక్తికిమించి యిల్లూ, ఒల్లూ గుల్లచేసుకునే కంటే యిదే మంచిది అని పిస్తూంటుంది.

—ఆ పిల్ల అందరిలోకీ పెద్దది యీ అమ్మాయి. ఎప్పుడొచ్చి మాతో కలిసిందో ఎవరం చూడలేదు. మేము మామూలు ధోరణిలో మాట్లాడేసిన మాటలు ఆ అమ్మాయిని భుజాలు తడుముకునేలా చేసినట్టున్నాయ్!—లేకపోతే ఆ అమ్మాయినే పాళన చేస్తున్నా రనుకుందో—

—అందుకే వెనుకముందు లాలోచించకుండా, ఫెడీమని లెంపకాయ కొట్టినట్టు అనేసింది.

మేమందరం వెర్రిముఖా లేయడం గమనించి అంది.

'అవును. అదీ గొప్పేమిటి? ఆపరేషన్ చేయించుకున్నవాళ్ళంటే మా నాన్నగార్కి అసహ్యం. భగవంతు డిచ్చినవాళ్లను పుట్టకుండా ఆపేయడం మహా పాపమట. ఒకరకంగా అదీ హత్యలాంటిదే నట.'

కొన్ని క్షణాలదాకా అందరం నిశ్శబ్దంగా ఉండిపోయాం. ఆ అమ్మాయి మాటలతో అందరూ ఏదోలా అయిపోయారు. ముందున్న ఉత్సాహం, సరదా అన్నీ పాలపొంగుమీది నీటి చిలకరింపులా ఆణిగిపోయాయి.

ఆ పిల్లమాటలు వాళ్లో తెలీని ఆందోళనని కల్గించాయి. 'భగవంతుడా! ఈ పిల్లను చల్లగా చూడు' అని మనస్సులోనే దేవుడికి దణ్ణం పెట్టుకున్నాను.

లోపల నేను బాధపడ్తున్నట్టే, అందరూ మనసుల్లో బాధ పడ్తున్నారని వాళ్ల ముఖాలు చూస్తేనే తెలిసిపోతోంది.

'ఇద్దరే పిల్లలైతే ..... అందులో ఏ ఒక్కరైనా చస్తే?'...ఇదే మాట నిమిషనిమిషానికీ గింగుర్లు పెడుతోంది.

పోనీ ఆ అమ్మాయి—అన్నమాటా నరేనుకుండామన్నా, పదిమందీ పుట్టాక, కర్మంచాలక, ఏ తల్లో తండ్రో చస్తే?

—పదే పదే నాలిక చివరిదాకా వచ్చిన మాటల్ని వాళ్లో ఉన్న అంతరాత్మ అణగత్రొక్కేసింది.

నిజమే. భగవంతుడు చల్లగా చూడాలే గాని, ఆయన కటాక్షవీక్షణాలు మనమీద ప్రసరించినంతసేపూ ఫరవాలేదు— తొక్కగా పిల్లలను కని, వాళ్లకేమైనా అనర్థం జరిగినా బాధే; పెంచి పెద్దచేసే తల్లికేం జరిగినా నష్టమే.

ఆ శలవుల్లోనే మా ఫ్రెండ్సులో చాలా మందికి, పెళ్ళిళ్ళయి వెళ్లిపోయాము. మా ప్రక్కింటి వారమ్మాయి పార్వతికి మాత్రం యింకా పెళ్లి కాలేదు. ఆ సమయంలో ఆ పిల్ల తండ్రి బాగానే సంపాదిస్తూండడంవల్ల, మంచి కట్నం యిచ్చే పెళ్ళి చేద్దామని వాళ్ళు చాలా ప్రయత్నాలు చేశారు.

కాని ఆ అమ్మాయి ఒకపట్టాన వినర్నీ అంగీకరించేది కాదు వచ్చిన ప్రతిసంబంధాన్నీ ఏదో ఒక వంకపెట్టి వెళ్లగొడుతూండేది.

శ్రీవారు ఉద్యోగరీత్యా దూరాన ఉండడం వల్ల, మళ్ళీ చాలారోజులకిగాని యింటికి రావడన్కి వీలయింది కాదు నాకు.

ఆ వేళ రాత్రి నిశ్శబ్దంలో ప్రక్కింటి మంచి ఏడుపులు వినిపించాయి.

గుండె ఝల్లుమంది. 'ఏమిటి?—ఎవరికేమయిందో?' అన్నాను లేచి కూర్చుంటూ.

'నీకు తెలీదా? పార్వతి వాళ్లనాన్నగారు పోయారు పాపం. అప్పుడే రెండు మూడు నెలలయిపోయింది' అంది అమ్మ.

గుండె లొక్కసారి ఎవరో పిండినట్టయింది.— బిలబిల్లాడుతూ, యిల్లంతా నిండిపోయి ఉన్న పిల్లలు,, వారిమధ్య ముడికబుర్లు చెపుతూ, అతిశయంగా మాట్లాడే పార్వతి ముఖం ఒక్కసారి గిర్రున తిరిగాయి.

అయ్యో! పాపం! అనిపించింది. 'ఏమయింది? అసలు ఎలాపోయారు?' అడిగాను అమ్మని.

'అంతా అనుకోకుండానే అయిపోయింది. ఏదో విషజ్వరం వచ్చి పాలుగు రోజుల్లో కన్నుమూశారాయన. ...గంపెడు పిల్లలతో సంసారం యికముందు ఎలా సాగుతుందో ఏమో? ... ఆవిడ ఒకటేగోల. పాపం! ఆవిడను పట్టడం కష్టమైపోతోంది.' అంటూ నిట్టూర్చింది అమ్మ.

నేను అక్కడున్న రోజుల్లోనే పార్వతి పెళ్లి జరిగిపోయింది. తండ్రిపోయిన ఏడాదిలో చేసేస్తే, కన్యాధాన ఫలం దక్కుతుందట — అదీగాక ఏ ఒక్కపిల్ల తగ్గినా ఆ తల్లికి కొంతభారం తగ్గినట్టేగదా?

వరుడు రెండవ పెళ్ళివాడు. కొంచెం తబ్బిబ్బవాడేనట. కాని బాగా ముసలివాడు— ఈ [illegible]



— ఒకరొకంగా ఆ అమ్మాయి జీవితంతోటే జరుగుతోందని విన్న వేను ఏంతో ఆశ్చర్యపోయాను. — ఒకరికి నుంచి ఉద్యోగం కాదని, యింకొకరికి డబ్బు ఏక్కువ లేదని, మరొకరికి అందం వచ్చలేదని — ఏన్నో వంకలుపెడ్తూ వెళ్ళగొట్టిన పార్వతేనా ? యీ పార్వతి అనిపించింది.

పెళ్లి ఆ ఊళ్లోనే గుడిలో జరిగింది. పెళ్లికి తరలివెళ్తూన్నప్పుడు ఆ యింట్లో వాళ్ళ దుఃఖం చూడలేకపోయాం.

అదే తండ్రి బ్రతికుంటే, ఆ పెళ్లి ఏంత వైభవంగా జరుగును ? ఇప్పుడు మిలిన డబ్బుతోటే యింతమంది పిల్లల జీవితాలు, చదువులు, పెళ్లిళ్లు పేరంటాలు అన్నీ వెళ్ళమారాలిగదా ?

'అఖరికి నీ బ్రతుకిలా అయిపోయింది గదా తల్లి!' అంటూ అయినవాళ్లంతా ఆ అమ్మాయిని నట్టుకు ఏడుస్తూంటే, అందరి కళ్లు చమర్చాయి. కాని పార్వతిమాత్రం నిర్లిప్తతగా చూస్తూండిపోయింది.

'మహా మొండిపిల్ల! నదురూ బెదురూ లేదు చూడు' అనుకుంటున్నారెవరో, వెనుక నుంచి.

కాని ఆ చూపుల్లో, — ఆ హృదయపు లోతుల్లోకి, తొంగి చూడగల్గిన వారికి మాత్రం యీ ప్రపంచంలో ఆ అమ్మాయి పోగొట్టుకున్నదెంతో స్పష్టంగా తెలిసి పోతోంది.

'ఇద్దరితో ఆపేస్తే ? — అందులో ఒకరు చస్తే ?'— ఆ అమ్మాయి మాటలు యింకా నా చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి.

నిజమే. ఇలా అనుకుని వెనుక ముందులు చూడకుండా యిలా కనేస్తేమాత్రం యిన్ని జేరుయింది ?

— ఈ ప్రపంచంలోకి యింతమంది పిల్లల్ని తీసుకొచ్చి, ఆయన తప్పుకున్నాడు. పాపం! వాళ్ళ బ్రతుకులు వీధిన పడ్డాయి.

'ఏం అమ్మా ! మాట్లాడవేం ? మేం యిద్దరం ఇతమ్ అయిపోమా ?' అనడుగుతున్నాడు మా అబ్బాయి నన్ను నట్టుకు కుదుపుతూ.

దోయా తీస్ బచ్చా అన్నప్పుడల్లా యీ సంఘటన కంటి ముందు మెదులుతూంటుంది.

'ఒద్దు. ఒద్దు. నువ్వులేకుండా నేనుండగలనా ? — అలాంటి మాటలు మాట్లాడకూడదు' అంటూ తగ్గరకు తీసుకున్నాను. ●



ఎంత అద్భుతం! ఉల్లాసకరమైన పామాలివ్ డీ-లక్స్‌తో రోజంతా మీరు తాజాగా ఉండవచ్చు. గంటల తరబడి సువాసనలు వెదజల్లుతూ. దళ్లగా నమ్మ లేనంత తాజాగా మిమ్ములనుంచుట కొరకై, 17 వినూత్న పరిమళాలు సమ్మిళితం చేయబడిన దివ్యమైన టాల్క్, మీ చక్కదనానికి మెరుగు దిద్దుటకై ప్రత్యేకంగా తయారుచేయబడింది.

పామాలివ్ డీ-లక్స్ టాల్క్ వాడి చూడండి ఈనాడే!